ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఎడిటర్: నాగేంద్ర సంపుటి : 01 | సంచిక : 270 | హైదరాబాద్ మంగళవారం 31 డిసెంబర్ 2024 పేజీలు : 4 | వెల రూ.6/-




## కల్తీ నెయ్యి విషయం మర్చిపోకముందే ...

# తెరపైకి పరకామణి వ్యహారం

## 200 కోట్ల స్కామ్...

అక్షరవిజేత,తిరుమల బ్యూరో:
తిరుమల పరకామణిలో వందల కోట్ల దోపిడీ జరిగిందనే ఆరోపణలు.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. దీని వెనుక.. గత ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని ప్రస్తుత టీటీడీ బోర్డ్ మెంబర్ చెబుతుండటమే.. కొత్త చర్చకు దారితీసింది. రవి కుమార్ అనే వ్యక్తి..
పరకామణిలో నుంచి డాలర్లను దొంగిలించాడని.. తద్వారా వందల కోట్లు కూడబెట్టాడని ఆరోపిస్తున్నారు. 2లో



## గోటితో పోయేదాన్ని గొడ్డలి వరకు తెచ్చారు

## సంధ్య ఘటనపై స్పందించిన పవన్ కల్యాణ్

- సంధ్య థియేటర్ తొక్కిసలాటపై స్పందించిన పవన్ కల్యాణ్
- అల్లు అర్జున్ లో మానవత్వం లోపించినట్లుంది
- జరిగిన సంఘటనపై వెంటనే అర్జున్ స్పందించాల్సిది
- భాదిత కుటుంబాన్ని కనీసం అర్జున్ టీమ్ పరామర్శించాలి
- అవగాహనా రాహిత్యం.. లోపం స్పష్టంగా కనిపిస్తున్నది
- రేవంత్ కక్ష సాధింపుతో అరెస్ట్ చేశారనడం తప్పు
- ఆ స్థాయిని దాటేసిన డైనామిక్ లీడర్
- ఈ సంఘటనలో బన్నీ స్థానంలో రేవంత్ ఉన్నా అరెస్ట్ తప్పదు
- చట్టం ఎవరికీ చట్టం కాదు..
- రేవంత్ పాలన బాగానే ఉందంటూ పవన్ ప్రశంసలు

వెలగపూడి :సంధ్య తొక్కిసలాట ప్రమాద ఘటనను గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకు తెచ్చారంటూ ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.. సినీనటుడు అల్లు అర్జున్ వివాదంపై తొలిసారిగా ఆయన స్పందించారు.. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆయన నేడు మీడియాతో చిట్ చాట్ చేస్తూ, సంఘటన జరిగిన వెంటనే అల్లు అర్జున్ స్పందిస్తే బాగుండేదని అన్నారు. ఈ ఘటనలో ఎక్కడో మానవత్వం లోపించినట్లు కనిపిస్తున్నదని అభిప్రాయపడ్డారు..

అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు తెలియదని అన్నారు. చట్టం అందరికీ సమానమేనని . ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టనని చెప్పారు పవన్. వారు ఎంత సేపే భద్రత గురించి వారు ఆలోచిస్తారని అన్నారు.. 2లో



## హంద్రీ నీవా, గాలేరు నగరి పనులపై విజిలెన్స్ విచారణ

- ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పనులలో నాణ్యత ప్రమాణాలపై ఆరోపణలు
- ఇష్టారాజ్యగా బిల్లులు చెల్లించారని విమర్శలు
- ఇంజనీర్లకు 24 ప్రశ్నలతో ప్రశ్నావళి

( చిత్తూరు) : హంద్రీ నీవా, గాలేరు నగరి సుజల స్రవంతి పథకాల అనుసంధాన పనులపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వంలో కొందరు ఇంజనీర్లు అంతా ఏకపక్షంగా అవినీతి, అక్రమాలను అండగా నిలిచారని అభియోగాలు ఉన్నాయి.
ప్రభుత్వం అండతో కొందరు అవకతవకల విషయంలో కీలకపాత్ర పోషించారని ఫిర్యాదులు అందాయి. డిపిఆర్ పూర్తిస్థాయిలో లేకుండానే టెండర్లు పిలవడం కూడా వివాదాస్పదమైంది. బిల్లులు కూడా ఇష్టారాజ్యంగా చెల్లించారని ఆరోపణలు ఉన్నాయి. 2లో



## బనకచర్లకు గోదావరి జలాలు

## తెలుగుతల్లికి జలహారతిగా నామకరణం :చంద్రబాబు

వెలగపూడి : గోదావరి జలాలను రాయలసీమకు తరలించినట్లయితే ఆ ప్రాంతం సస్యశ్యామలం కావడమే కాకుండా , రాయలసీమలో కరవు మటుమాయం అవుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.. ఏపీ ప్రభుత్వం భారీ ఎత్తున తీసుకువస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆ ప్రాజెక్టు పేరును ప్రకటించారు. 'తెలుగుతల్లికి జలహారతి' అని ప్రాజెక్టు పేరు వెల్లడించారు. 2లో

## కల్తీ నెయ్యి విషయం మర్చిపోకముందే...

**– తెరపైకి పరకామణి వ్యవహారం**

**200 కోట్ల స్కామ్..**

అక్షరవిజేత,తిరుమల బ్యూరో:


తిరుమల పరకామణిలో వందల కోట్ల దోపిడీ జరిగిందనే ఆరోపణలు.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. దీని వెనుక.. గత ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని ప్రస్తుత టీటీడీ బోర్డ్ మెంబర్ చెబుతుండటమే.. కొత్త చర్చకు దారితీసింది. రవి కుమార్ అనే వ్యక్తి.. పరకామణిలో నుంచి డాలర్లను దొంగిలించాడని.. తద్వారా వందల కోట్లు కూడబెట్టాడని ఆరోపిస్తున్నారు. అతను కేసుల పాలవకుండా కొందరు పెద్దలు రక్షించారనేదే.. ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.. ఈ కేసు మొత్తం.. సీవీ రవికుమార్ అనే వ్యక్తి చుట్టే తిరుగుతోంది. అతను తిరుమల పెద్ద జియ్యంగార్ మఠంలో క్లర్క్‌గా పనిచేస్తున్నారు. అంతేకాదు.. అధికారికంగా పరకామణి కార్యకలాపాల్ని పర్యవేక్షించే ప్రతినిధిగానూ ఉన్నారు. ఏప్రిల్ 29 2023న.. ఎప్పటిలాగే పరకామణిలో స్వామివారి హుండీ కానుకల లెక్కింపునకు హాజరయ్యారు. ఈ క్రమంలో తిరుమలేశునికి కానుకగా వచ్చిన అమెరికన్ డాలర్లను రవి కుమార్ దొంగిలించారు.తనలో దాచుకొని డాలర్లను బయటకు తీసుకెళ్తుండగా టీటీడీ విజిలెన్స్ %ూఙూ% సతీష్ కుమార్‌కు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. అతని దగ్గర్నుంచి.. 72 వేల విలువైన అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రవికుమార్‌పై.. %ూఙూ% సతీశ్ కుమార్ ఫిర్యాదు చేశారు. దాని ఆధారంగా.. అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తర్వాత విచారణలో భాగంగా రవి కుమార్ దగ్గర్నుంచి దొంగిలించిన కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. 2023 మే 30వ తేదీని.. అతనిపై ఛార్జ్ షీట్ కూడా ఫైల్ చేశారు. ఇక్కడిదాకా అంతా బాగానే ఉంది. ఇక్కడే.. కథ మరో మలుపు తీసుకుంది.రవికుమార్ విచారణ తర్వాత.. కొందరు పెద్దలు సీన్‌లోకి ఎంటరయ్యారనే చర్చ నడుస్తోంది. రవి కుమార్ నిరంతరం స్వామి వారి పరకామణి లెక్కింపునకు వెళ్లే వాడని, పెద్దజియ్యర్ మఠం ఉద్యోగి కాబట్టి.. అతనికి పెద్దగా తనిఖీలు ఉండకపోవడంతో.. భారీ మొత్తంలో చోరీకి పాల్పడ్డాడనే ఆరోపణలు ఉన్నాయి. అలా తిరుమల వేంకటేశునికి కానుకల రూపంలో అందిన కరెన్సీని దొంగిలించి.. దాని ద్వారా తిరుపతి, చెన్నై, బెంగళూరు, మహాబలిపురం, మైసూరులో.. వందల కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టాడని సమాచారం.ఈ వ్యవహారం బయటకొస్తే.. తిరుమల పెద్ద జియ్యర్ మఠానికి చెడ్డపేరు వస్తుందని.. ఈ విషయం బయటకు రాకుండా చేశారనే ప్రచారం జరుగుతోంది. కానీ.. అసలు విషయం వేరే ఉంది. రవికుమార్ ఆస్తులపై కన్నేసిన కొందరు బడా బాబులు.. అతని ఆస్తుల్ని బలవంతంగా అమ్మించి.. క్యాష్ చేసుకున్నారనే ఆరోపణలున్నాయ్. కొన్ని కొసరు ఆస్తుల్ని మాత్రం స్వామి వారి పేరుతో రాయించారని అంటున్నారు. టీటీడీ విజిలెన్స్ రిపోర్ట్‌లోనూ కొన్ని కీలక విషయాల్ని ప్రస్తావించారు. తిరుపతి, చెన్నైలో తమ పేరిట ఉన్న కోట్లు విలువైన ఆస్తుల్ని.. రవి కుమార్, అతని భార్య.. 2023 మే 19వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానానికి రాసిచ్చేశారు. శ్రీనివాసుడి మీద ఉన్న అపారమైన భక్తిశ్రద్ధలతోనే తమ ఆస్తుల్ని రాసిచ్చేస్తున్నట్లుగా.. రవికుమార్ దంపతులు రాతపూర్వకంగా తెలియజేశారు. ఈ ఎపిసోడ్ తర్వాత.. సెప్టెంబర్‌లో పరకామణిలో కరెన్సీ దొంగతనం కేసుకు సంబంధించి.. లోకాయుక్తలో రాజీకొచ్చారు. చోరీ కేసులో రాజీ పడటం ఏమిటనేదే.. అర్థంకాని విషయం.2023 ఏప్రిల్ చివర్లో కేసు నమోదైతే.. సరిగ్గా నాలుగు నెలలకు లోకాయుక్తలో రాజీ పడటమేంటి? అనేదే అసలు డౌట్? ఈ నాలుగు నెలల గ్యాప్‌లోనే.. అప్పటి టీటీడీ పెద్దలు, కొందరు ఉన్నతాధికారులు పెద్ద వ్యవహారాన్నే నడిపారనే చర్చ ఉంది. ఈ కేసులో.. వందల కోట్లు చేతులు మారటం వల్లే.. టీటీడీ పెద్దలు, పోలీసు ఉన్నతాధికారులు సహకరించి ఉంటారనే ప్రచారం కూడా నడుస్తోంది.ఇక.. విజిలెన్స్ రిపోర్ట్‌లోనూ ఫిర్యాదుదారు %ూఙూ% సతీశ్ కుమార్, నిందితుడు రవికుమార్ రాజీకి వచ్చారని.. తద్వారా కేసు మూసివేస్తున్నట్లుగా ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. పరకామణి వ్యవహారం సున్నితమైన అంశం కావడం, పైగా.. పెద్ద జియ్యంగార్ మఠానికి సంబంధించిన ఉద్యోగి ఇందులో ఇన్వాల్వ్ అయి ఉండటం వల్లే.. లోకాయుక్తలో ఇద్దరి మధ్య రాజీ కుదిరిందని విజిలెన్స్ రిపోర్ట్ ఇచ్చారు. ఇదే విజిలెన్స్ రిపోర్టులో.. మరో విషయాన్ని కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. పోలీసుల నుంచి వచ్చిన తీవ్రమైన ఒత్తిడి వల్లే.. లోకాయుక్తలో.. %ూఙూ% సతీశ్ కుమార్ రాజీకి ఒప్పుకున్నారనే విషయాన్ని రిపోర్టులో తెలియజేశారు. అయితే.. పోలీసులు ఎందుకు ఇంతలా ఒత్తిడి చేశారనేది కూడా ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. అసలు.. ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు.. పోలీసులు ఇంతలా ఒత్తిడి తెచ్చారనేది సస్పెన్స్‌గా మారింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనమండలిలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు. దాంతో.. దేవాదాయశాఖ మంత్రి మాట్లాడుతూ.. పరకామణి ఇష్యూలో వంద కోట్లకు పైగా చేతులు మారాయన్నారు. టీటీడీ విజిలెన్స్ రిపోర్ట్ ప్రకారం.. పోలీసుల ఒత్తిడి వల్లే లోకాయుక్తలో రాజీ పడాల్సి వచ్చిందంటున్నారు. అంతేకాదు.. పరకామణిలో చోరీ కేసులో.. పోలీసులు బలహీనమైన సెక్షన్లు పెట్టారనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయ్కేవలం.. నిందితుడు రవికుమార్‌ని తప్పించేందుకే.. ప్రీ ప్లాన్డ్‌గా ఇలా చేశారనే ప్రచారం కూడా ఉంది. అందువల్ల.. ఈ వ్యహారంపై హైకోర్ట్ జడ్జితో విచారణ జరిపించి.. లబ్ధి పొందిన వాళ్లందరినీ జైలుకు పంపాలని ప్రస్తుత టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఇక పోలీసుల ఒత్తిడి మేరకే.. లోకాయుక్తలో రాజీకి ఒప్పుకున్నామని విజిలెన్స్ ఇచ్చిన రిపోర్టే.. పరకామణి వ్యవహారంలో లబ్ధి పొందిన వారి మెడకు చుట్టుకుంటుందనే చర్చ జరుగుతోంది.తిరుమల పరకామణిలో 72 వేల విలువ చేసే అమెరికన్ డాలర్లు దొంగిలించి.. రవికుమార్ పట్టుబడ్డాడు. కానీ.. ఈ కేసు కేవలం ఆ 72 వేలకు సంబంధించింది మాత్రమే కాదు. దీని వెనుక.. వందల కోట్ల వ్యవహారం దాగుంది. అందుకోసమే.. ఈ రవికుమార్ కేసు ఎపిసోడ్‌పై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయ్. జియ్యర్ మఠానికి చెందిన ఉద్యోగిగా ఉన్న రవికుమార్.. కొన్నేళ్లుగా పరకామణిలో నుంచి డాలర్లు దొంగిలిస్తున్నాడనే విషయం క్లియర్‌గా అర్థమవుతోంది. అతనికి మిగతా వాళ్లలా తనిఖీలు ఉండకపోవడం.. అతనికి కలిసొచ్చింది. పైగా.. డాలర్లని చాలా తెలివిగా కొట్టేసేవాడు. ఆపరేషన్ ద్వారా తన కడుపుకే కోత పెట్టించుకొని.. అందులో విదేశీ కరెన్సీ తరలించారనే ప్రచారం కూడా ఉంది.అలా.. డాలర్లను మార్చి.. కోట్ల రూపాయలు వెనకేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ సందేహం తలెత్తుతున్న మరో పాయింట్ ఏమిటంటే.. కేవలం 72 వేల విలువైన అమెరికన్ డాలర్ల కోసమైతే.. అతను తన ఆస్తుల్ని టీటీడీకి రాసి ఇవ్వడు. కేసును ఎదుర్కొంటాడు. నెల రోజుల్లో బెయిల్ కూడా వచ్చేస్తుంది. అయినా.. కోట్లు విలువైన ఆస్తుల్ని టీటీడీకి రాసిచ్చేశాడంటే.. కచ్చితంగా లోపాయికారిగా కొందరు పెద్దలకు డబ్బులు, ఆస్తులు ముట్టజెప్పాడనే ప్రచారం జరుగుతోంది.ముఖ్యంగా రవికుమార్, అతని భార్య రమ్య పేరుపై తిరుపతి పరిధిలో ఉన్న ఐదు ఆస్తుల్ని, చెన్నైలోని రెండు ఆస్తుల్ని టీటీడీకి రాయించేశారు కొందరు పెద్దలు. తిరుపతిలోని మంగళం సమీపంలో ఉన్న పసుపర్తి పనోరమ అపార్ట్‌మెంట్‌లోని 13 ఫ్లాట్స్, పీకే లే అవుట్‌లోని అశోక్ అపార్ట్‌మెంటులో ఓ ఫ్లాట్ టీటీడీకి రిజిస్టర్ చేయించేశారు. ఒకే అపార్ట్‌మెంట్‌లో 14 ఫ్లాట్‌లో కొన్నాడంటే.. రవికుమార్ ఏ స్థాయిలో పరకామణి నుంచి విదేశీ కరెన్సీ నొక్కేశాడో అర్థం చేసుకోవచ్చు. పరకామణిలో చోరీకి పాల్పడిన వ్యక్తికి సంబంధించిన ఆస్తుల్ని.. టీటీడీకి రాయించేశాం కాబట్టి.. అతని మీద కేసులవీ వద్దని.. లోక్ అదాలత్‌లో రాజీ చేశారు. అసలు.. ఓ నిందితుడు విరాళం ఇస్తే అప్పటి టీటీడీ పెద్దలు ఎలా తీసుకున్నారు? శ్రీనివాసుడి పరకామణిలో కొట్టేసిన విదేశీ కరెన్సీతో సంపాదించిన కోట్లు విలువ చేసే ఆస్తుల్ని.. మళ్లీ శ్రీవారికే విరాళం ఇవ్వడమేంటి? ఇవన్నీ కాదు.. పెద్ద జియ్యంగార్ మఠంలో క్లర్క్ స్థాయి ఉద్యోగి.. 40 కోట్లు విలువ చేసే ఆస్తుల్ని టీటీడీకి రాసిచ్చాడంటే.. అతనెలా సంపాదించి ఉంటాడు?ఈ విధంగా వచ్చే విరాళాల్ని ఎవరైనా ఒప్పుకుంటారా? అసలు.. టీటీడీ విజిలెన్స్ అధికారులపై పోలీసులు ఎందుకు ఒత్తిడి తీసుకొచ్చారు? ఈ మొత్తం వ్యవహారాన్ని వెనకుండి నడిపించిందెవరు? ఇప్పుడు ఇవే ప్రశ్నలు.. అన్ని వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయ్. పైగా.. ఇందులో ట్విస్ట్ ఏమిటంటే.. కేవలం కొన్ని ఆస్తుల్ని విరాళంగా ఇప్పించేసి.. రవికుమార్‌కు చెందిన మిగతా ఆస్తుల్ని.. కొందరు పెద్దలు కాజేశారనే ప్రచారం కూడా సాగుతోంది.రవి కుమార్ కేసుని.. లోకాయుక్త ద్వారా రాజీ చేయించడంలో.. అప్పటి టీటీడీ పాలకమండలి పెద్దలతో పాటు టీటీడీ ఉన్నతాధికారులు, జిల్లా పోలీసు అధికారులు కీలకంగా వ్యవహరించారనే ప్రచారం కూడా ఉంది. ఒకవేళ అదే నిజమైతే.. వాళ్లంతా ఏ మేరకు లబ్ధి పొందారనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. కేవలం 72 వేల విలువైన డాలర్లు చోరీ చేసిన కేసులో పట్టుబడినంత మాత్రాన.. కోట్లు విలువ చేసే ఎందుకు రాసిచ్చాడనేదే మేజర్ డౌట్.అయినా.. ఓ దొంగతనం కేసులో నష్టపరిహారం కట్టించడమేంటి? అలా ఎందుకు చేయాల్సి వచ్చింది? అసలు.. పోలీసులు కూడా బలహీనమైన సెక్షన్లు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనేది కూడా మరో అనుమానం. మైసూరు, బెంగళూరులో ఉన్న ఆస్తుల్ని కూడా రవి కుమార్ అమ్మేశాడనే ప్రచారం జరుగుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో.. వెనకుండి నడిపించిన పెద్దలు ఎంత మేర లబ్ధి పొందారు? అనేదే.. ఇప్పుడు ప్రధానమైన చర్చ. అయితే.. రవి కుమార్‌కు చెందిన వందల కోట్ల ఆస్తుల్ని.. కొందరు పెద్దలు కాజేశారని.. దానిపై విచారణ జరపాలనే డిమాండ్లు వస్తున్నాయ్.

## బనకచర్లకు గోదావరి జలాలు తెలుగుతల్లికి జలహారతిగా నామకరణం :చంద్రబాబు

వెలగపూడి : గోదావరి జలాలను రాయలసీమకు తరలించినట్లయితే ఆ ప్రాంతం సస్యశ్యామలం కావడమే కాకుండా , రాయలసీమలో కరవు మటుమాయం అవుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.. ఏపీ ప్రభుత్వం భారీ ఎత్తున తీసుకువస్తున్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆ ప్రాజెక్టు పేరును ప్రకటించారు. 'తెలుగుతల్లికి జలహారతి' అని ప్రాజెక్టు పేరు వెల్లడించారు.

ప్రాజెక్టు గురించి చెబుతూ, రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగితే రతనాల సీమ అవుతుందని అన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తరచుగా కరవు బారినపడుతున్నాయని వివరించారు. పరీవాహక ప్రాంతాల్లోని రాష్ట్రాల నీటి వినియోగం కారణంగా%ొ% కృష్ణా నదిలో తగినంత నీటి లభ్యత ఉండడం లేదని వివరించారు. ఒక్క గోదావరి నదిలో మాత్రమే ఆశించిన మేర జలాలు అందుబాటులో ఉంటున్నాయని చంద్రబాబు తెలిపారు.

%గోదావరి నీటిని మళ్లించలగితే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చని పేర్కొన్నారు. నదులు అనుసంధానం చేయగలిగితే రాష్ట్ర



వ్యవసాయ రంగానికి నీటి కొరత అనే మాట వినిపించదని స్పష్టం చేశారు. గోదావరి నుంచి కనీసం 300 టీఎంసీల నీటిని కృష్ణా నదికి తీసుకురావడం%ొ% కృష్ణా పశ్చిమ, తూర్పు డెల్టాలకు నీళ్లు ఇచ్చిన తర్వాత ఇక్కడ్నించి బనకచర్లకు నీటిని తీసుకువెళ్లడం ఈ ప్రాజెక్టులో ప్రధానమైన అంశమని చంద్రబాబు చెప్పారు.. ఇది మూడు దశల్లో ఉంటుందని, దీనిద్వారా వెలుగొండ ఆయకట్టు కూడా కవర్ అవుతుందని పేర్కొన్నారు.

తొలి దశలో నాగార్జునసాగర్ కుడి కాలువపై బొల్లాపల్లి ప్రాజెక్టు వస్తుందన్నారు%ొ% ఆ తర్వాత వెలుగొండ ప్రాజెక్టు%ొ% అక్కడ్నించి బనకచర్ల ప్రాజెక్టుకు నీళ్లు వెళతాయని చెప్పారు. నల్లమల అడవులను కొంతమేర నరికి టన్నెల్ ఏర్పాటు చేసిన బనకచర్లకు నీళ్లు తీసుకువెళతామని చెప్పారు. ఇదంతా జరిగితే నదుల అనుసంధానం పూర్తవుతుందని, ఈ నదుల అనుసంధానం ప్రక్రియలో ఇవే కాకుండా మరికొన్ని ప్రాజెక్టులు కూడా ఉన్నాయన్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీకాకుళ, విజయనగరం, విశాఖ, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లా కొన్ని భాగాలు, నెల్లూరు, కడప, అనంతపురం%ొ% ఇలా రాష్ట్రమంతా అనుసంధానమై అదనపు ఆయకట్టు కూడా వస్తుందన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రాజెక్టు ఏపీకి ఒక గేమ్ చేంజర్ . అందుకే దీనిపేరు కూడా తెలుగుతల్లికి జలహారతి అని నామకరణం చేశామన్నారు చంద్రబాబు. అంటే మనం సమర్పించుకోవడమే, కన్నతల్లికి రుణం తీర్చుకోవడం అనే అర్థంలో ఈ పేరు పెట్టామపి. . ప్రధాని మోదీకి ఈ ప్రాజెక్టు నివేదికను పంపిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

## గోటితో పోయేదాన్ని గొడ్డలి వరకు తెచ్చారు

### సంధ్య ఘటనపై స్పందించిన పవన్ కల్యాణ్

వెలగపూడి :సంధ్య తొక్కిసలాట ప్రమాద ఘటనను గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకు తెచ్చారంటూ ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.. సినీనటుడు అల్లు అర్జున్ వివాదంపై తొలిసారిగా ఆయన స్పందించారు.. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆయన నేడు మీడియాతో చిట్ చాట్ చేస్తూ, సంఘటన జరిగిన వెంటనే అల్లు అర్జున్ స్పందిస్తే బాగుండేదని అన్నారు. ఈ ఘటనలో ఎక్కడో మానవత్వం లోపించినట్లు కనిపిస్తున్నదని అభిప్రాయపడ్డారు..

అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు తెలియదని అన్నారు. చట్టం అందరికీ సమానమేనని . ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టనని చెప్పారు పవన్. వారు ఎంత సేపే భద్రత గురించి వారు ఆలోచిస్తారని అన్నారు.. థియేటర్ స్టాఫ్ అల్లు అర్జున్కు ముందు చెప్పి ఉండాల్సిందని,. సీట్లో ఆయన కూర్చున్నాక చెప్పి తీసుకెళ్లాల్సిందని అంటూ . చెప్పినా ఆ అరుపుల్లో ఆయనకు వినిపించలేదేమో అని అనుమానం వ్యక్తం చేశారు.. అల్లు అర్జున్ తరపున బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేదని, కనీసం ఆయన టీమ్ అయిన బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి వాళ్లను ఓదార్చి పరామర్శిస్తే మానవత్వం పరిమళించేదని పేర్కొన్నారు. కాగా, చిరంజీవి కూడా గతంలో అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారని,. కాకపోతే ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్కు వెళ్లేవారు" అని పవన్ పేర్కొన్నారు.

రేవంత్ డైనమిక్ లీడర్

ఇక రేవంత్ పేరు చెప్పకపోవడం వల్లే అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారనే వాదనను పవన్ కల్యాణ్ ఖండించారు.. రేవంత్ రెడ్డి అస్థాయి నాయకుడు కారని, అతడో డైనమిక్ లీడర్ అంటూ ప్రశంసించారు.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గొప్ప నాయకుడని,. కిందిస్థాయి నుంచి ఎదిగారని అన్నారు.. సంధ్య ఘటనలో బన్నీ స్థానంలో రేవంత్ ఉన్నా అరెస్ట్ అయ్యేవారని ఇందులో ఎవరికీ మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుపోతున్నదని, ఇందులో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు..

రేవంత్ పాలన గుడ్ ..

ఇక రేవంత్ తెలంగాణలో వైసిపి విధానాల విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదన్నారు. తెలంగాణ చిత్ర పరిశ్రమకు అవసరమైన మేర సాయం రేవంత్ సర్కార్ చేస్తున్నదని అన్నారు పవన్.. అందుకే ఎన్నడూ లేని విధంగా టిక్కెట్ ధరలు పెంపు, బెన్ ఫిట్ షోలకు అవకాశం రేవంత్ ఇచ్చారన్నారు . తెలంగాణలో రేవంత్ పాలన బాగనే ఉందటూ ఎపి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కితాబు ఇచ్చారు..

## హంద్రీ నీవా, గాలేరు నగరి పనులపై విజిలెన్స్ విచారణ

( చిత్తూరు) : హంద్రీ నీవా, గాలేరు నగరి సుజల స్రవంతి పథకాల అనుసంధాన పనులపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వంలో కొందరు ఇంజనీర్లు అంతా ఏకపక్షంగా అవినీతి, అక్రమాలను అండగా నిలిచారని అభియోగాలు ఉన్నాయి.

ప్రభుత్వం అండతో కొందరు అవకతవకల విషయంలో కీలకపాత్ర పోషించారని ఫిర్యాదులు అందాయి. డిపిఆర్ పూర్తిస్థాయిలో లేకుండానే టెండర్లు పిలవడం కూడా వివాదాస్పదమైంది. బిల్లులు కూడా ఇష్టారాజ్యంగా చెల్లించారని ఆరోపణలు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు నిబంధనలకు విరుద్ధంగా ఆయాచితంగా లబ్ధి చేకూర్చాలని అబియోగాలు ఉన్నాయి.

పనుల్లోని లోటుపాట్లను వెలుగులోకి తీసుకురావాలని ప్రభుత్వం నుంచి నిఘా విభాగం అధికార యంత్రంగానికి ఉత్తర్వులు అందాయి. సమగ్ర వివరాలు సమర్పించాలని గాలేరు నగరి జల స్రవంతి ఎస్ఇని ప్రభుత్వం కోరింది. ఏ ఏ వివరాల కావాలో రెండు పేజీలలో ప్రశ్నలను సంధించడంతో ఇంజనీర్లలో ఆందోళన ప్రారంభమయ్యింది.

గాలేరో నగరి సుజల స్రవంతి పథకం నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి కృష్ణా జలాలను తరలించాలని చక్రాయపేట ఎత్తిపోతల పథకానికి వైసీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రాయలసీమ కరువు నివారణ పథకం కింద పనులు చేపట్టడానికి పచ్చజెండా ఊపింది.


2020 ఆగస్టు 26న 5,036 కోట్ల రూపాయలతో పరిపాలన ఆమోదం ఇవ్వగా, అదే ఏడాది నవంబర్ 9న సాంకేతిక అనుమతులను ఇచ్చింది. అనంతరం నీటిపారుదల శాఖ ఇంజనీర్లు టెండర్లు పిలిచారు. పనులు దక్కించుకున్న పి ఎల్ ఆర్ ప్రాజెక్టు సంస్థ, నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ సంయుక్త గుత్తేదారు సంస్థతో 2021 మార్చి 30న 4,374 కోట్లకు ఒప్పందం కుదిరింది.వాస్తవంగా పనులు ఈ ఏడాది మార్చి 19 తేదీల్లోగా పూర్తవ్వాలని ఒప్పందంలో గడువు విధించారు. నీటిని ఎత్తిపోసే కీలకమైన పనుల్లో పెద్దగా పురోగతి లేదు. ఇంతవరకు భూసేకరణ ప్రక్రియ కూడా పూర్తికాలేదు. అడవి శాఖ నుంచి పర్యావరణ అనుమతులు కూడా తీసుకోలేదు. పంపు హౌస్ ల నిర్మాణం, మోటర్లు, పంపుల ఏర్పాటు,మొగమేరుపై జలవారిది నిర్మాణాన్ని చేపట్టి మధ్యలోనే నిలిపేశారు.

బేసిక్ డేటా, పరిపాలన సాంకేతిక అనుమతి పత్రాలు, ఐబిఎం అంచనాలు, కృష్ణా జలాలు తరలించడానికి ఇచ్చిన ఆమోదపత్రాలు, టెండరు ప్రతులు, మట్టి తవ్వకం, గుత్తేదారు సంస్థతో జరిగిన ఒప్పంద పత్రాలు, బిల్లుల చెల్లింపు షెడ్యూలు, మట్టి, రాతిపొరలు, బోర్ల తోవ్వకం, పరీక్షల ఫలితాలు, సిమెంట్ కాంక్రీట్ నిర్మాణాలు, సమగ్ర పథక నివేదిక (దిపిఅర్), స్టేజి 1,2 పనుల ఎం బుక్స్, కాలేటి వాగు పనులు, మహదేవపల్లి, గొట్లమిట్ట, వరికుంటపల్లి, సురభి, గడ్డంవారి పల్లి, లక్కిరెడ్డిపల్లి, కోనంపేట, గండి, కల్లూరివారి పల్లి, పెద్దేరు, నాయుడువారి పల్లి చెరువుల సామర్థ్యం, ఇతర అభివృద్ధి చేయాల్సిన సమాచారం, 10 ఎత్తిపోతల పథకాల పంపు హౌస్ లు, పైపులైన్ల పొడవు, చుట్టుకొలత, మంధం, కొనుగోలు బిల్లులు, క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు, నిపుణులు తనిఖీ నివేదికలు, మోటార్ల కొనుగోలు, కాలువ, సొరంగాలు, జలాశయాల్లో తవ్వకాలు, భూ భౌగోళిక పరిస్థితులు, హైడ్రాలిక్ సమాచారం, మట్టి, ఇసుక, ఇతర సామాగ్రి ఏ క్వారీ తీసుకుని వచ్చారు? రాయల్టీ చెల్లింపు పత్రాలు, పనులపై నాణ్యతా నియంత్రణ విభాగం ఇంజనీర్లు ఇచ్చిన నివేదికలు సమర్పించాలని కోరారు.

అప్పట్లో కొందరు ఇంజనీర్లు ఏకపక్షంగా వ్యవహారం నడిపారని తెలుస్తుంది. ప్రభుత్వంలో పెద్దల అండతో కొందరు నియమ నిబందనలు పాటించలేదని విమర్శలు ఉన్నాయి. డిపిఆర్ పూర్తిస్థాయిలో లేకుండానే టెండర్లు పిలవడం కూడా వివాదాస్పదమైంది. బిల్లులు కూడా ఇష్టారాజ్యంగా చెల్లించాలని ఆరోపణలు ప్రభుత్వానికి అందాయి. వీటిని నిగ్గు తేల్చుడానికి ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విచారణలో మరిన్ని ఆశక్తికర విషయాలు వెలుగులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు.

# దోమల దండయాత్ర





**కాలువలు, నీటి గుంతల్లో విజృంభణ కానరాని ఫాగింగ్, మలాథియాన్ పిచికారీపెరుగుతున్న జ్వర బాధితులు**

నంద్యాల బొమ్మలసత్రం, డిసెంబర్ 30, ప్రజా రిపబ్లిక్ న్యూస్ : నంద్యాల పట్టణంలో పగలు, రాత్రి అనే తేడాలేకుండాదోమలతోనగరప్రజలకుకంటినిండా నిద్రకరవైంది..దోమకాటుతోపిల్లలనుంచిపెద్దలు వివిధ రకాల జ్వరాల బారినపడి ఆస్పత్రుల పాలవుతున్నారు.. ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా నగరంలోని ఆస్పత్రులు సైతం జ్వర బాధితులతో నిండిపోతున్నాయి..మురుగునీటి గుంతల్లో దోమలు, కీటకాల బెడదతో ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. దోమల నివారణకు చర్యలు చేపట్టాల్సిన నగరపాలక ప్రజారోగ్య విభాగం నిద్దరోతోంది.దోమల దండయాత్ర..పట్టణంలో సాయంత్రం ఆరు గంటలు దాటితే ఇక ప్రజలపై దోమల దండయాత్రే ప్రారంభమవుతుంది. ఆయా వార్డు ల్లో డ్రైనేజీ కాలువలు, ఖాళీ స్థలాల్లోని మురుగునీటి గుంతల నుంచి దోమలు వేల సంఖ్యలో పుట్టుకొస్తు న్నాయి. మలేరియా, టైఫాయిడ్, వైరల్ తదితర విషజ్వరాలకు కారణమయ్యే దోమల సంఖ్య వర్షాలతో ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. పట్టణంలో నడిబొడ్డున అభివృద్ధి చెందిన కాలనీల నడుమ ఖాళీ స్థలాల్లో ఏర్పడిన పెద్ద పరిమాణంలోని నీటి కాలువలను దోమలు వాసంగామా

## విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం ప్రేరణాత్మకమైన లైఫ్ స్కిల్స్ నేర్చుకోవాలి:-

# డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు(సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు)

పాములపాడు డిసెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడు మండలంలోని, వేంపెంట జిల్లా పరిషత్ హైస్కూల్ లో హెచ్ఎం- కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు ప్రేరణత్మకమైన లైఫ్ స్కిల్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %ఒ% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత %ఒ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %ఒ% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు, మీ పాఠశాల రోజుల నుంచే విజయవంతమైన వ్యక్తులుగా ఎదగడంలో మీకు సహాయపడే కొన్ని ముఖ్యమైన సిద్ధాంతాల గురించి తెలియజేస్తున్నానన్నారు. విద్యార్థులకు ఈ సిద్ధాంతాలు మీ చదువుల్లో మాత్రమే కాకుండా, మీ జీవితానికి కూడా మార్గదర్శకంగా ఉంటాయనీ, ఈ నిబంధనలు పరస్పరం అనుసంధానంగా ఉంటాయి, మరియు వీటిని అనుసరించినప్పుడు, మీ భవిష్యత్‌ను బలమైన పునాదిగా మార్చగలవన్నారు.జీవితంలో సమతుల్యత ఉండాలి ముందుగా జీవితంలో సమతుల్యత గురించి మాట్లాడుకుందాం అన్నారు. పాఠశాల రోజులలో హోం వర్క్, ప్రాజెక్ట్‌లు, ఆటలు, స్నేహితుల జీవితం, మరియు కొన్నిసార్లు చిన్న పనులను చేస్తూ జీవితాన్ని సర్దుకోవడం ఒక సవాలుగా అనిపిస్తుంది కానీ, ఇక్కడ ముఖ్యమైన విషయం: సమతుల్యత అన్నది అన్నింటికంటే ముఖ్యం అన్నారు.మీ శారీరక ఆరోగ్యం, మానసిక శ్రేయస్సు, కుటుంబం మరియు స్నేహితులతో సంబంధాలు, మరియు పాఠశాల పనులకు సమయాన్ని కేటాయించండి అని, సమతుల్యత అనేది ఒకేసారి అన్ని పనులు చేయడం కాదు కానీ, ముఖ్యమైన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడం. మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం మీ ప్రతిభను మెరుగుపరచడంలో ఎంతో సహాయపడుతుందన్నారు.

ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ అనేది ముఖ్యంవిద్యార్థులకు క్రమశిక్షణ అనేది మీ లక్ష్యాలు మరియు సాధన మధ్య ఉండే వంతెనలాగా ఇది మిమ్మలను ధ్యాసతో ఉంచుతుందనీ, మీరు అలసిపోయినా కూడా. నేటి ప్రపంచంలో, ముఖ్యంగా సామాజిక మాధ్యమాలతో, తేలికగా దారి తప్పడం జరుగుతుందనీ. క్రమశిక్షణ అనేది ప్రణాళికకు కట్టుబడి ఉండటమే కాకుండా.మీ గమనాన్ని మెరుగుపరచడంలో క్రమశిక్షణ కీలక పాత్ర పోషిస్తుందనీ, ఇది మీకు జీవితం పొడవున ఉపయోగపడుతుందన్నారు.విద్యార్థులు లక్ష్యాలు ఏర్పంచుకోవాలి

లక్ష్యాలు లేకుండా, మీరు ఏ దిశలో వెళ్తున్నారో తెలియదు. లక్ష్యాలు మీకు ప్రేరణను మరియు దిశను చూపిస్తాయని,పెద్ద కలలను చిన్న చిన్న దశలుగా విభజించి, సాధించడానికి ప్రయత్నించాలన్నారువిద్యార్థులు ప్రతి విజయాన్ని ఆనందించాలని, మీ లక్ష్యాలను మెరుగుపరచాలని. మీ ప్రయాణం ఎంత కష్టంగా ఉన్నా, ఇష్టంతో పనిచేస్తే మీ లక్ష్యాలు మీకు గమ్యాన్ని చూపిస్తాయన్నారు.విద్యార్థులు గురువులు, తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవం ఉండాలి మీ విజయానికి కీలకమైన అంశం మీ సంబంధాలు ముఖ్యంగా, మీ గురువులు, తల్లిదండ్రులు మరియు పెద్దల పట్ల గౌరవం చాలా ముఖ్యం అన్నారు. వీరి జ్ఞానం, అనుభవం, మరియు మీ పట్ల ఆసక్తి మీకు విజయాన్ని అందించడంలో సహాయపడుతుందన్నారు. వీరి మాటలను వినండి, వారిని గౌరవించండి, మరియు వారు చెప్పిన జీవిత పాఠాలు నేర్చుకోండి అన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించండి

ఈ రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంది, కానీ ఇది విద్యార్థులకు పెద్ద గందరగోళానికి కారణమవుతుందనీ. సామాజిక మాధ్యమాలు అంటే సెల్ ఫోన్ లో వీడియో గేమ్స్, మరియు స్క్రీన్ టైమ్‌ను తగ్గించడం చాలా ముఖ్యం అన్నారు. సమయాన్ని నిర్వహించడం ఒక ముఖ్యమైన నైపుణ్యం అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మీ అభివృద్ధికి వినియోగించాలని, కానీ అది మీపై ఆధిపత్యం చెలాయించనివ్వండి. పుస్తకం చదవడం, కుటుంబంతో సమయం గడపడం వంటి నిజమైన అనుభవాలకు ప్రాధాన్యత ఇవ్వండి అన్నారు.విద్యార్థులకు సమయ పాలన అత్యంత విలువైన వనరు అని. మీ పాఠశాల జీవితంలో సమయాన్ని ఎటువంటి పద్ధతిలో వినియోగిస్తారో అది మీ విజయాన్ని నిర్ణయిస్తుందన్నారు. ప్రాధాన్యతలు











నిర్ణయించుకోవడం, ప్రణాళికలను తయారుచేసుకోవడం, మరియు వాటిని పాటించడం చాలా ముఖ్యం అన్నారు.విద్యార్థులు ప్రముఖమైన పోమోడోరో పద్ధతి ఉపయోగించాలని, 25 నిమిషాలు పనిచేసి, 5 నిమిషాలు విరామం తీసుకోవడం వలన, ఇది మీ ఉత్సాహాన్ని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందన్నారు.ః గురువులను మరియు పాఠశాలని గుర్తుంచుకోండనీ అన్నారు.మీరు నేడు ఉన్న స్థాయికి రావడంలో మీ పాఠశాల మరియు గురువులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారనీ, పాఠశాల అందించిన అవకాశాలు మరియు పాఠాలు జీవితాంతం మీకు తోడ్పడతాయన్నారు. వీరి పట్ల కృతజ్ఞతతో ఉండాలన్నారు.

ఈ సిద్ధాంతాలను అనుసరించి మీరు మీ జీవితాన్ని విజయవంతంగా మార్చగలరనీ,మీరు ఈ రోజు నుండి ఈ నిబంధనల్లో ఏదో ఒకదాన్ని అనుసరించడం మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం అవార్డు గ్రహీత వేంపెంట డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వేంపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలు అత్యవసర పరిస్థితిలో డయల్ యువర్-100,112,1930 లకు ఫోన్ చేసి పోలీస్ రక్షణ పొందండి:- కె.సురేష్ బాబు(పాములపాడు ఎస్ఐ).

పాములపాడుడిసెంబర్30
రిపబ్లిక్ న్యూస్:-

పాములపాడు మండలంలోని, తుమ్మలూరు గ్రామంలో జిల్లా ఎస్పీ- అధిరాజ్ సింగ్ రాణా, ఆత్మకూరు డి.ఎస్.పి- ఆర్.రామంజి నాయక్ ల ఆదేశాల మేరకు ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలు, ట్రాఫిక్ నిబంధనలు, పోలీసుల రక్షణ గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై- కె.సురేష్ బాబు మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవపడరాదని, భూతగదాలు, అస్థిపంపకాలు, అక్రమసంబంధాలు గొడవలకు దారితీస్తున్నాయని, ఏదేని సమస్య ఉన్న సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలని అన్నారు. అంతేకాకుండా మత్తుపదార్థాలు, గంజాయి వాడకం వల్ల అవగాహన లోపం, స్వల్పకాలిక జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత మరియు సమన్వయం కోల్పోవడం, విచక్షణ కోల్పోవడం, ప్రమాదాల ప్రమాదం పెరగడ, ప్రేరణ కోల్పోవడం, ఆందోళన, భయాందోళనలు, మరియు మతిస్థిమితం, భ్రాంతులు వంటివి కలుగుతాయన్నారు.

ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.పిల్లలు సెల్ ఫోన్ వాడకం ఎక్కువైందని,తల్లిదండ్రులు కనిపెట్టుకోవాలని, ఏదైనా ఆన్లైన్ క్లాస్ ఇతర అవసరతలు, ఎవరితోనైనా మాట్లాడలన్న మీ సమక్షంలోనే పిల్లలు సెల్ ఫోన్ వాడాలని, ప్రత్యేకంగా రూంలో సెల్ ఫోన్, ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని, మంచి పద్ధతులు పిల్లలకు నేర్పించాలని అన్నారు.ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్ ల వలన నష్టపోతున్నారని, వీటి జోలికి ఎవరు వెళ్ళవద్దన్నారు.బాల్య వివాహాల చేయడం వలన పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు.

ఇటీవల కాలంలో కూలీలు ప్రయాణించే ఆటోల ఆక్సిడెంట్స్ జరిగి, కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున అధిక సంఖ్యలో కూలీలు ప్రయాణించరాదని, హెచ్చరించారు.రోడ్డు భద్రతకు సంబంధించి పంచసూత్రాలు ఈ విధంగా ఉన్నాయి. హెల్మెట్ ధరించాలనీ,సీట్ బెల్ట్ ధరించాలనీ,

ఓవర్లోడ్ఆటోల్లో ప్రయాణించకూడదన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని,

సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని,

మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితులలో మోటార్ సైకిల్ ఇవ్వరాదని, ఇచ్చిన యెడల పెద్దలపై కేసులు నమోదు చేస్తామని, ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు.

ఆత్మహత్యలు చేసుకోని అటువైపు, ఇటువైపు కుటుంబాలకు తీరని లోటు కలిగించరాదని, బ్రతికి సాధించాలని అన్నారు.మాకు గాని, లేదా డయల్ పోలీస్ రక్షణ కాల్ సెంటర్ 100, 112, 1930, 1972 నెంబర్లకు ఫోన్ చేసి నిర్భయంగా విషయం చెప్పవచ్చునని, ఈ నెంబర్ల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగిందన్నారు.గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ- ఏసయ్య, పోలీస్ కానిస్టేబుల్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహణ






**-ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి**

**-ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలి**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల క్రైం, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లాలోని అన్ని సబ్ డివిజన్లలోనీ ఆళ్లగడ్డ, నంద్యాల, ఆత్మకూరు, డోన్ సబ్ డివిజన్ లలో పోలీస్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై అవగాహన బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ టేక్కే మార్కెట్ యార్డ్ నుండి సాయిబాబా నగర్,గవర్నమెంట్ హాస్పిటల్ ,పద్మావతి నగర్, మున్సిపల్ ఆఫీస్, సంజీవనగర్ గేట్, ఆర్టీసీ బస్టాండ్ ,శ్రీనివాస సెంటర్ ,గాంధీ చౌక్ మీదుగా తిరిగి టెక్కే మార్కెట్ యార్డ్ కు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలా హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ నూతన సంవత్సరం సందర్భంగా మద్యం సేవించి గాని మరియు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం కానీ చేయకూడదు అనే సంకల్పాన్ని ప్రతిఒక్కరు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి చేయకూడదు అని అలా చేసిన వారికి నంద్యాల పోలీసులు గట్టిగా పనిచేసి జరిమాన విదించి వారితో ఆ జరిమాన మొత్తాన్ని వసూలు చేయడం కూడా జరుగుతుందని తెలియచేశారు. కావున ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆయా శాఖలు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

**డివిజన్,మండల, గ్రామ స్థాయిల్లో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలి**

**టోల్ ఫ్రీ నెంబర్ 1972 గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించండి**

**కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, డిసెంబర్ 30 :మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు...

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మాదకద్రవ్యాల నియంత్రణ కు సంబంధించి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆయా శాఖలు తీసుకుంటున్న చర్యలపై పూర్తి స్థాయిలో సమీక్షించారు..విద్య, వైద్యం, పోలీసు,వ్యవసాయం, రెవెన్యూ, రవాణా తదితర శాఖల అధికారులు ఆయా శాఖల పరంగా తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ కు వివరించారు..



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు వీలుగా డివిజన్, మండల, గ్రామ స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.. గ్రామ స్థాయి కమిటీలో ఏఎన్ఎం, పంచాయతీ సెక్రటరీ, విఆర్ఓ లను నియమించాలని కలెక్టర్ సూచించారు..గ్రామ స్థాయి కమిటీలు గంజాయి సాగు లేదా రవాణా చేసినా సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే విలేజ్ హెల్త్ శానిటేషన్ డే సందర్భంగా ఏఎన్ఎం లు స్క్రీనింగ్ కు వెళ్ళే సమయంలో డ్రగ్ వినియోగం చేస్తున్న వారుంటే, వాటికి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు వారి తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని, అలాగే ఆ సమాచారాన్ని పోలీస్ లకు కూడా ఫిర్యాదు చేయాలని కలెక్టర్ డిఎమ్హెచ్ఓ ను ఆదేశించారు.అలాగే యూనివర్సిటీ లు, కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. మాదకద్రవ్యాల నియంత్రణ కు పాఠశాలల్లో ప్రతి శుక్రవారం ప్రతిజ్ఞ నిర్వహించాలని, నెలకు ఒకసారి కళాశాలల్లో, యూనివర్సిటీ లలో ప్రతిజ్ఞ నిర్వహించాలని సూచించారు..అదే విధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో ఏవైనా కార్యక్రమాలను నిర్వహించినప్పుడు మాదకద్రవ్యాల నియంత్రణ పై కాసేపు మాట్లాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. నెలకు ఒకసారి మాదకద్రవ్యాల నియంత్రణ పై ర్యాలీ లు కూడా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..

మాదక ద్రవ్యాలను పూర్తి స్థాయిలో నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 1972 ను ప్రారంభించడం జరిగిందని, ఈ నంబర్ గురించి అవగాహన కల్పించే విధంగా హోర్డింగ్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..

"డ్రగ్స్ కు నో చెప్పండి (సే టు నో డ్రగ్స్) అనే పోస్టర్ ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు.. పోస్టర్ లో ప్రతిజ్ఞ, 1972 టోల్ ఫ్రీ ఉండే విధంగా పోస్టర్ ను రూపొందించి,. ఈ పోస్టర్ లను పర్మనెంట్ గా కళాశాలల ఎంట్రెన్స్ వద్ద ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..అటవీ శాఖ, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు వారు స్టేట్ బార్డర్ లో నెలలో ఎన్ని సార్లు వాహనాలు చెక్ చేశారు?? ఏమైనా గుర్తించారా అన్న అంశాలపై నివేదికను రూపొందించి ఎస్పీ గారికి ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశిరారు..నెలో ఒకసారి మాదకద్రవ్యాల నియంత్రణ పై డివిజన్ స్థాయిలో ఉన్న పెద్ద కళాశాలలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. సాయంకాలం 6 గంటలకు పాఠశాల, కళాశాల పూర్తి అవగానే, పెద్ద గ్రౌండ్ లు ఉన్న పాఠశాలల్లో చదువు పూర్తి అయి ఖాళీగా ఉన్న పిల్లలు గోడ మీద కూర్చొని మద్యం సేవిస్తున్నట్లు గుర్తించాలని ఆదోని సబ్ కలెక్టర్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా.. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు కానిస్టేబుల్ లతో పోలీస్ బీట్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్పీ కి సూచించారు...

నాటు సారా నిర్మూలన అంశంపై చర్చిస్తూ నాటుసారా ద్వారా జీవనం సాగిస్తున్న వారు ఎంతమంది ఉన్నారనే వివరాలను సేకరించాలని కలెక్టర్ ఎక్సైజ్ అధికారిని ఆదేశించారు.. వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపించే విధంగా, ప్రభుత్వ పథకాలను అందచేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు....

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠంగా చర్యలు తీసుకున్న అధికారులకు సన్మానం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు..

జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నమన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలను పూర్తి స్థాయిలో నివారించడానికి ఒక టోల్ ఫ్రీ నెంబర్ 1972 కేటాయించి ప్రారంభించడం జరిగిందన్నారు.. మాదకద్రవ్యాల నియంత్రణ పై ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు..సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిటిసి శాంతకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, డిఎంహెచ్వో శాంతి లత, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన 39.549 కే.జిల గంజాయిని ధ్వంసం



నంద్యాల క్రైం, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లాలోని డోన్ టౌన్ ,ఆళ్లగడ్డ రూరల్, చాగలమర్రి, బండిఆత్మకూరు, కొత్తపల్లి, నంద్యాల మూడవ పట్టణ పోలీసు స్టేషన్ మొదలగు పోలీసు స్టేషన్లలో 17 ఎన్. డి.పి.ఎస్. కేసులలో సీజ్ చేసిన గంజాయి మొత్తం 39.549 కేజీలు వాటివిలువ రూ.4,74,000 విలువగల గంజాయిని ఆదివారం నంద్యాల నుండి అయ్యలూరు రోడ్డుకు పోవు దారిలో గల విజయ పాల డైరీ ఎదురుగా ఉన్న జనసంచారం లేని ఖాళీ స్థలంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో, మెంబర్ ఆఫ్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ వారి సమక్షంలో గంజాయిని డిస్ట్రక్షన్ చేయడం జరిగింది



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో వచ్చిన వినతులు..



కర్నూల్ డిసెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్) :

తుగ్గలి మండలంలోని రామకొండ గ్రామ ప్రజలు సి. రామాంజి, జి.రాముడు, రామముని, తదితరులు మా గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ గుడి దగ్గర నుంచి ఎస్సీ స్మశాన వాటికకు వెళ్లే దారి దాదాపు 1500 మీటర్ల రహదారి. ఇది చాలా ఇరుకుగా ఉన్నది. కావున ఈ దారిని వెడల్పు చేయించి సీసీ రోడ్డు వేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

"ఆంధ్రప్రదేశ్ మాదారి కురువ, మాదాసి కురువ సంక్షేమ సంఘం" ఫౌండర్ ప్రెసిడెంట్ డి. రంగన్న, ప్రెసిడెంట్ కె.ఎల్ .సోమలింగం, జనరల్ సెక్రెటరీ కె.శివలింగం ట్రెజరర్ కె.సి.మద్దిలేటయ్య, తదితరులు జిల్లాలో మాదారి కురువ, మాదాసి కురువ కుల గణన సర్వే చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు."బేడ, బుడగ జంగం సంక్షేమ సంఘం" స్టేట్ ప్రెసిడెంట్ తిరుపతి మనోహర్, వైస్ ప్రెసిడెంట్ తాటికొండ కొండయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీశైల అంజి, మరియు సభ్యులు మా కులస్తులకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చి మాకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఎమ్మిగనూరు మండలం గుడేకల్ గ్రామ నివాసి ఎం. ఈరన్న నాకు గుడేకల్ గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 217 లో 15 సెంట్ల భూమి కలదు, ఈ భూమి నాకు 40 సంవత్సరముల నుండి అనుభవంలో ఉన్నది, కానీ నా భూమిని ఆన్లైన్ లో నమోదు చేయలేదు ఆన్లైన్లో నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

## మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ..



కపిలేశ్వరపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

మండల కేంద్రం కపిలేశ్వరపురం శ్రీ సర్వరాయ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విజ్ఞాన సైన్స్ ప్రదర్శనలో పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.

ముందుగా ఈ సైన్స్ పెయిర్ ని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ తాతారావు, సైన్స్ ఫెయిర్ కి నోడల్ అధికారిగా అంగర జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజు , వివిధ పాఠశాల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులు పాల్గొని విజేతల వివరాలు వ్యక్తిగత విభాగంలో టేకి జడ్.పి.హెచ్ ప్రభుత్వ పాఠశాల నుండి సోలార్ పవర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నుండి ఆర్ . అమృత, సుస్మిత మొదటి బహుమతి సాధించారు. గ్రూప్ ప్రాజెక్ట్ విభాగం నుండి జెడ్పి.హెచ్.ఎస్ కాలేరు ప్రభుత్వ పాఠశాల నుండి డి. రోహన్ ఏజ్ కాలిక్యులేషన్లో మొదటి బహుమతి సాధించారు. మరియొక విభాగం నుండి శ్రీ రామకృష్ణ పబ్లిక్ స్కూల్ అంగర నుండి పి .గాయత్రి డే ఆఫ్ ద డేట్, కె . మనోహర్ సోలార్ క్లిప్స్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు సాధించారు. అనంతరం ఇటీవల పాఠశాల నుండి మరొకచోటకి బదిలీపై వెళ్లిన చంద్రమౌళి మాస్టారు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి
జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, డిసెంబరు, 30( రిపబ్లిక్ న్యూస్): పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను చూడడంలో జాప్యం చేయకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి సోమవారం వచ్చే అర్జీలే కాకుండా సీఎమ్ఓ నుండి, డిప్యూటీ సిఎం, మంత్రులు తదితర మార్గాల ద్వారా దరఖాస్తులు వస్తున్నాయని, వాటన్నింటినీ ప్రాధాన్యతా వారీగా వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

లాగిన్ లో దరఖాస్తులను చూడని అధికారుల గురించి సమీక్షిస్తూ ఎట్ టు వ్యూ అర్జీలు కృష్ణగిరి తహశీల్దార్ లాగిన్ లో 19, ఓర్వకల్లు తహశీల్దార్ లాగిన్ లో 11, కౌతాళం మండల సర్వేయర్ లాగిన్ లో 10, మున్సిపల్ కమీషనర్, కర్నూలు లాగిన్ లో 8, కర్నూలు అర్బన్ తహశీల్దార్ లాగిన్ లో 6, మండల సర్వేయర్,కృష్ణగిరి లాగిన్ లో 5, జాయింట్ కలెక్టర్ లాగిన్ లో 3, మండల సర్వేయర్, గోనెగండ్ల లాగిన్ లో 3, కార్మిక శాఖ లాగిన్ లో 2, మండల సర్వేయర్ ఓర్వకల్లు లాగిన్ లో 2, మండల సర్వేయర్ తుగ్గలి లాగిన్ లో 2, కర్నూలు తహశీల్దార్ లాగిన్ లో 2 పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే ఓపెన్ చేసి చూసి, త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..

రెవెన్యూ సదస్సుల్లో 6875 అర్జీలు రాగా 878 మాత్రమే పరిష్కారం అయ్యాయని, అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు.. హొళగుంద మండలంలో 222 దరఖాస్తులు రాగా , 10 మాత్రమే పరిష్కారమయ్యాయని, హాలహర్వి మండలంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో కూడా తహశీల్దార్ తెలియని పరిస్థితిలో ఉన్నారని జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. అలాగే పెద్ద కడుబూర్, మద్దికెర, సి.బెళగల్, దేవనకొండ, మంత్రాలయం, పత్తికొండ, కౌతాళం నందవరం, గూడూరు, చిప్పగిరి మండలాల్లో కూడా చాలా తక్కువ శాతం పరిష్కారమయ్యాయని, అర్జీలను చివరి దాకా అలాగే ఉంచుకోకూడదని, ఎప్పటికప్పుడు పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు.

రీఓపెన్ కేసులకు సంబంధించి పత్తికొండ ఆర్డీఓ లాగిన్ లో 6, ఆర్డీఓ కర్నూలు లాగిన్ లో 5, సబ్ కలెక్టర్ ఆదోని లాగిన్ లో 5, ఈఓపిఆర్డి పంచాయతీ రాజ్ లాగిన్ లో 5, జాయింట్ కలెక్టర్



లాగిన్ లో 3, డీఐజీ లాగిన్ లో 2, పత్తికొండ డిఇ హౌసింగ్ లాగిన్ లో 2 పెండింగ్ ఉన్నాయని, వాటిని సరైన రీతిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..

సీఎం గ్రీవెన్స్ కు సంబంధించి కర్నూలు ఆర్డీఓ వద్ద 7, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద 7, పత్తికొండ ఆర్డీఓ వద్ద 5, ఎఓ కలెక్టరేట్, డీఎఫ్ఓ, డిపిఓ, హౌసింగ్, ఐసిడిఎస్, సమగ్ర శిక్ష, డిఆర్డిఎ, బిసి సంక్షేమ శాఖ, మండల సర్వేయర్, హలహార్వి, జిల్లా ఖజానా శాఖ వద్ద ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్లో ఉన్నాయని, వీటి పరిష్కారాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎం ఎస్ ఎం ఈ సర్వే, మిస్సింగ్ సిటిజన్స్, పిఎసిఎస్ సర్వే లాంటి 4,5 అంశాలపై ఎంపిడిఓలతో ప్రతి రోజు పనుల సమీక్ష చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ లకు సంబంధించి ఈకెవైసి ని త్వరితగతిన పూర్తి చెయ్యాలని, మంత్రాలయం, తుగ్గలి మండలాలు వెనుకబడి ఉన్నాయని, డిసెంబరు 31వ తేదిలోపు ఈకెవైసి పూర్తి చెయ్యాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల సబ్-డివిజన్ పరిధిలో 30 పోలీసు యాక్ట్ అమలు

-నూతన సంవత్సరానికి తప్పని నిబంధనలు

నంద్యాల క్రైం, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల సబ్-డివిజన్ పరిధిలో 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందనీ డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుంచి ఉదయం 5.00 గంటల వరకు ప్రతి పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో, అన్ని ప్రధాన కూడళ్ళలో డ్రంక్ డ్రైవ్, వాహన తనిఖీలు చేయబడుతుందని డిఎస్పీ శ్రీనివాస రెడ్డి సోమవారం తెలిపారు. సుమారు 20 స్పెషల్ టీమ్స్, మొబైల్ టీమ్స్ గా ఏర్పడి ప్రత్యేకంగా డ్రంక్ %డ%డ్రైవ్ తనిఖీలు, స్పీడ్ లేజర్ గన్ ద్వారా వాహన తనిఖీలు చేయబడుతుందన్నారు. పరిక్షించు సమయంలో సీసీ కెమరాల ద్వారా, బాడీ వర్న్ కెమెరాల ద్వారా వీడియో రికార్డు చేయడం జరుగుతుంది. మద్యం తాగి వాహనం నడపడం మోటర్ వాహనాల చట్టం 185 ప్రకారం నేరం. దానికి రూ.10,000 జరిమానా లేక 6 నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుంది. నంద్యాల టౌన్ లోని, శ్రీనివాస సెంటర్, గాంధీ చౌక్, సంజీవనగర్ గేట్, విక్టోరియా రీడింగ్ జంక్షన్, ఆత్మకూర్ బస్ స్టాండ్, మున్సిపల్ ఆఫీసు జంక్షన్, పద్మావతి నగర్ ఆర్చ్, సాయిబాబా నగర్ ఆర్చ్, గవర్నమెంట్ హాస్పిటల్, ఎన్.జి.ఓ కాలనీ, నూనెపల్లె, రైల్వే స్టేషన్, బొమ్మల సత్రం, చామ కాలువ వై జంక్షన్లలో పోలీసు పికెట్లు ఏర్పాటు చేయడమైనది. మద్యం షాపులు గవర్నమెంట్ అనుమతించిన సమయం వరకే తెరచి వుంచాలి.






మైనర్లు వాహనాన్ని నడపకూడదు. వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోనబడును. ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసివేయకూడదు. అలా సైలెన్సర్లు తీసివేసిన వాహనాలను, వాహనాల యజమానులను, నడిపినా వారి పై చట్టపరమైన చర్యలు: తీసుకొనబడును. వాహనాలను అధిక వేగంతో, ప్రమాదకర డ్రైవింగ్, ప్రజా ప్రదేశాల్లో రేసింగ్ చేయడం కూడా మోటర్ వాహనాల చట్టం సెక్షన్ 183, 184 ప్రకారం శిక్షార్హం. వేడుకల పేరుతో మహిళల పట్ల, ఇతర వాహనదారుల పట్ల అసభ్యకంగా, అమర్యాదగా ప్రవర్తించరాదు.

కొందరు వ్యక్తులు శుభాకాంక్షలు చెప్పే నెపము తో ఈవ్ టీజింగ్, స్నాచింగ్ చేయుటకు అవకాశాలు ఉండవచ్చును, కనుక మహిళలు జాగ్రత్తగా వుండవలెను. పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలి. ఎవరైనా నూతన సంవత్సర ఈవెంట్స్ కార్యక్రమములు నిర్వహించదలచుకుంటే ముందుగా ఎస్. డి.పి.ఓ నంద్యాల వారి అనుమతి తీసుకొనవలెను. రోడ్లపైన ట్రాఫిక్ జామ్ చేసి, కేకులు కట్ చేయరాదు. అలా చేసిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.


డి.జేలకు ఎలాంటి పర్మిషన్స్ లేవు. రోడ్లపైన ఉన్న బారికేడ్స్ గాని, డివైడర్స్ గాని, రోడ్లకు ఇరువైపున ఉన్న మొక్కలను గాని డ్యామేజ్ చేసిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. రోడ్లపైన గాని, రోడ్ల జంక్షన్లలో గాని ఎలాంటి క్రాకర్స్ (టపాకాయలు) పేల్చరాదు. నూతన సంవత్సరం సందర్భంగా, పోలీసుశాఖ తరపున తల్లిదండ్రులకు విజ్ఞప్తి. తమ పిల్లలు ఎక్కడికి పోతున్నారు. ఏం చేస్తున్నారనే విషయాలపై తప్పనిసరిగా నిఘా పెట్టవలసినదిగా డిఎస్పీ శ్రీనివాస రెడ్డి కోరారు.

మహా కుంభమేళా కోసం అయోధ్య నగరం ముస్తాబయ్యింది. రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత తొలిసారి మహా కుంభమేళా జరుగుతుండడంతో అయోధ్యను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నూతన ఏడాదిలోకి అడుగుపెట్టడం, బాల రాముడు కొలువుదీరి ఏడాది కావస్తుండడంతో భక్తులు పెద్ద సంఖ్యంలో తరలివచ్చే అవకాశాలున్నాయి. అందుకే ఎలాంటి నిర్వహణ లోపాలు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్య రామ మందిర దర్శన వేళలను పెంచుతూ రామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్


[redacted]

నిర్ణయం తీసుకుంది.

రాజ్



# మహా కుంభమేళాకు అంతా రెడీ



ప్రయాగ్‌రాజ్‌లో న్యూ ఇయర్ సందడి

- 44 రోజులు సాగనున్న మహా కుంభమేళా
- సుందరంగా ముస్తాబైన అయోధ్య
- బాలరాముడి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు
- దర్శనం వేళలు పెంచిన తీర్థ క్షేత్ర ట్రస్ట్
- ముందస్తుగానే హోటల్ రూములు బుకింగ్

## 44 రోజులపాటు ఉత్సవం..

నూతన ఏడాది, మహా కుంభమేళాను పురస్కరించుకొని అయోధ్య నగరం అందంగా ముస్తాబవుతోంది. జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు 44 రోజుల పాటు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళా కోసం అక్కడి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ కుంభమేళాకు కోట్లాది మంది ప్రజలు తరలిరానున్నారు. కుంభమేళాకు వచ్చిన ప్రజలు అయోధ్య బాలరాముడి దర్శనానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. రామమందిర ప్రారంభోత్సవం తర్వాత తొలిసారి కుంభమేళా జరుగుతుండడంతో అయోధ్యలోనూ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## అయోధ్య నగర అలంకరణ..

అయోధ్య నగర వీధులను రాముని చిత్రాలతో అందంగా అలంకరిస్తున్నారు. రామ చరిత మానస్‌ను గోడలపై రూపొందించారు. గుప్తర్ ఘాట్ నుంచి కొత్త ఘాట్ వరకు రామాయణ ఇతివృత్తాలను గోడలపై చిత్రాల రూపంలో రూపొందిస్తున్నారు. రాత్రి వేళలో కూడా కనిపించేలా వాటికి విద్యుత్ దీపాలను అమర్చారు. అయోధ్యకు తరలివచ్చే భక్తుల కోసం మంచి నీటి సదుపాయన్ని ఏర్పాటు చేశారు. అలాగే అయోధ్యలోని సూరజ్‌కుండ్‌లో లేజర్ షోను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కుంభమేళా జరుగుతోన్న అన్ని రోజులు లేజర్ షో జరుగుతుందని చెప్పారు. రామాయణ చరిత్రను హిందీ, ఇంగ్లీషు భాషలలో వీడియోల రూపంలో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. కుంభమేళా కోసం వచ్చే విదేశీయులు కోసం ఆంగ్ల భాషలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

## అప్పడే హోటళ్లు ఫుల్..

కొత్త సంవత్సరం వేళ అయోధ్య నగరం పర్యటకులతో కళకళలాడనుంది. నూతన ఏడాది వేళ పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచాన వేస్తున్నారు. ఇప్పటికే హోటల్ గదులన్నీ ముందుగానే బుక్ అయినట్లు తెలుస్తోంది. భక్తులకు స్వాగతం పలికేందుకు అంతా సిద్ధంగా ఉందని జనవరి 15 వరకు హోటల్ గదులన్నీ ముందుగానే బుక్ అయినట్లు స్థానిక హోటల్ యజమానులు చెబుతున్నారు. ఇదే అదనుగా కొందరు హోటళ్ల యజమానులు ఒక్కరోజుకు 10వేల రూపాయలు వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. రాముడి ఆలయం, హనుమాన్‌గఢి, లతాచౌక్, గుప్తర్ ఘాట్, సూరజ్ కుండ్, ఇతర ప్రఖ్యాత స్థలాల వద్ద భారీగా భద్రతా ఏర్పాటు చేసినట్లు అయోధ్య పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.





- విజయవాడ మీదుగా నడిపేందుకు నిర్ణయం
- స్పెషల్ సర్వీస్ వివరాలు ప్రకటించిన అధికారులు

## ఏపీ నుంచి ప్రత్యేక రైళ్లు

విజయవాడ : మహా కుంభమేళా సందర్భంగా ఏపీ ప్రజలకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కుంభమేళాకు విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. జనవరి 18, ఫిబ్రవరి 8, 15, 23 తేదీల్లో తిరుపతిబెనారస్ (07107) ప్రత్యేక రైలు నడవనున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. తిరుపతిబెనారస్ (07107) ప్రత్యేక రైలు జనవరి 18, ఫిబ్రవరి 8, 15, 23 తేదీల్లో శనివారం రాత్రి 8.55 గంటలకు తిరుపతిలో బయలుదేరి.. సోమవారం మధ్యాహ్నం 3.45 గంటలకు బెనారస్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07108 నంబరు రైలు జనవరి 20, ఫిబ్రవరి 10, 17, 24 తేదీల్లో బెనారస్‌లో మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతుంది.

### ఈ స్టేషన్లలోనే హాల్టింగ్..

తిరుపతిబెనారస్ ప్రత్యేక రైలు గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజ మహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, మునిగుడ రైల్వే స్టేషన్‌లలో ఆగుతుందని రైల్వే అధికారులు చెప్పారు. జనవరి 26, ఫిబ్రవరి 2 తేదీల్లో నర్సాపూర్‌బెనారస్ (07109) ప్రత్యేక రైలు కూడా నడవనుంది. నర్సాపూర్‌లో ఉదయం 6 గంటలకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 3.45 గంటలకు బెనారస్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో జనవరి 27, ఫిబ్రవరి 3 తేదీల్లో 07110 నంబరు రైలు బెనారస్‌లో సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతుంది.